క్లుప్తంగా

వాహన తనిఖీ చేపట్టిన పోలీసులు



వెంకటాపురం(కె): మండల పరిధిలోని యోగితా నగర గ్రామ సమీపంలో పోలీసులు బుధవారం ట్రెయినీ ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాజేడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వెంకటాపురం మండలంలోకి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానిత వ్యక్తులు, కొత్త వ్యక్తులు తారస పడితే వారి వద్ద నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి పంపించారు.

మండలంలో మోస్తరు వర్షం



వాజేడు: మండలంలో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసింది. వేసవి ఎండలతో అలమటించిన ప్రజలు వర్షం కురువడంతో ఉపశమనం పొందారు. వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ఉక్కపోతలతో తల్లడిన ప్రజలకు చల్లదనాన్ని ఆనందంగా ఆస్వాదించారు.

నేటినుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

మంగపేట : మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని–శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నేటినుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 22 నుంచి 27వ తేదీవరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 25మంది విద్యార్థులు తెలుగు, హిందీ పరీక్షలకు హాజరు కానున్నారని సీఎస్ రేణుకాదేవి, డీఓ గోవర్ధన్ తెలిపారు.

ఉపాధ్యాయులకు అవగాహన

కాటారం : లైఫ్ స్కిల్ ట్రెయినింగ్ ప్రోగ్రాంలో భాగంగా భూపాలపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు బుధవారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న చైల్డ్ హెల్ప్‌లైన్, 1098, సఖి, బేటీ బచావో, బేటీ పడావో ఇతరాత్ర అంశాలపై శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, సఖి సెంటర్ కోఆర్డినేటర్ గాయత్రి, ఎంఈఓ దేవా నాయక్, రిసోర్స్ పర్సన్ రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాడిచేసిన వారిని అరెస్ట్ చేయాలి

కాటారం : నిర్మల్ జిల్లా ముథోల్ గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిరణ్ మాట్లాడారు. ముథోల్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహాన్ని స్థాపించి బుద్ధ జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్న వారిపై అదే గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేసి గాయపర్చారని ఆరోపించారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి దళితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామస్తులను రెచ్చగొట్టి ప్రజల మధ్య కుల మత విభేదాలు సృష్టిస్తున్న ఆరాచక శక్తులపై పోలీస్ యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

రాయితీపై జీలుగ విత్తనాలు

మల్హర్ : మండలంలో కొయ్యూరు ఆగ్రోస్ రైతు సేవాకేంద్రంలో రాయితీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి బొల్లపల్లి శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొయ్యూరు ఆగ్రోస్ కేంద్రంలో 50 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు ఉన్నాయని కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఏఓ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

క్రెచ్ పనుల పరిశీలన

భూపాలపల్లి అర్బన్ : ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్రైచ్ (శిశు సంరక్షణ) కేంద్రాలను బుధవారం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. సంస్థలో మహిళా ఉద్యోగులు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మైన్స్ రూల్స్ ప్రకారం క్రేచ్ ఏర్పాటు చేస్తున్నట్లు జీఎం రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కవీంద్ర, రవికుమార్, బాలరాజు, మారుతిలు పాల్గొన్నారు.

జీపీల్లో కానరాని మరుగుదొడ్లు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది
- పట్టించుకోని ఉన్నతాధికారులు, పాలకులు



పాలెం ప్రాజెక్టు క్వార్టర్స్‌లో కొనసాగుతున్న పంచాయతీ కార్యాలయం

వెంకటాపురం(కె): మండలంలోని 18 పంచాయతీ కార్యాలయాలు ఉండగా.. 9 కార్యాలయాల్లో మరుగుదొడ్లు లేక ప్రజలు, పంచాయతీ సిబ్బంది, ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు పంచాయతీ కార్యాలయాలను మాత్రం పట్టించుకోవటంలేదు. మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల్లో సగం మందికిపైగా మహిళా ప్రజాప్రతినిధులే ఉంటున్నారు. కానీ, మండలంలోని సగానికి పైగా మరుగుదొడ్లు లేని పంచా యతీలు ఉండటంతో వారు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. పట్టించుకునేవారే లేకుండాపోయారు.

సౌకర్యాల లేమి..

మండలంలో కొత్తగా ఏర్పడిన 9 కొత్తపంచాయతీల్లో సొంత భవనాలు లేక పాఠశాలలు, వేరే ప్రభుత్వ కార్యాలయాల్లో పంచాయతీ కార్యాలయాల నిర్వహణ చేస్తున్నారు. వెంకటాపురం, పాత్రాపురం, వీరభద్రవరం, మొర్రవానిగూడెం, బర్లగూడెం, మరికాల, ఆలుబాక, సూరవీడు, ఎదిర పంచాయతీల్లో మరుగుదొడ్లు ఉన్నాయి. కొత్తగా ఏర్పాటైన బీసీ మర్రిగూడెం, వీఆర్‌కెపురం, రాచపల్లి, నూగూరు, బెస్తగూడెం, ఉప్పేడు వీరాపురం, తిప్పాపురం, బోదాపురం, రామచంద్రాపురం పంచాయతీల్లో మరుగుదొడ్లు లేవు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో పంచాయతీ నిర్వహణ కొనసాగిస్తున్నారు. కార్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేక పంచాయతీ సిబ్బంది, కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా కొత్తగా ఏర్పడిన 9 పంచాయతీలకు పంచాయతీ భవనాలు మంజూరైనప్పటికీ బీసీ మర్రిగూడెం పంచాయతీ భవనం నిర్మాణం మాత్రమే ప్రారంభించారు. మిగిలిన 8 పంచాయతీల్లో పనులు నేటికీ ప్రారంభం కాకపోవడం గమనార్హం.

భవనాలు మంజూరయ్యాయి..



మండలంలోని కొత్తగా ఏర్పడిన పంచాయతీలకు సొంత భవనాలు లేవు. జీపీ భవనాలు మంజూరయ్యాయి. పనులు ప్రారంభం కాలేదు. త్వరలోనే పనులను ప్రారంభిస్తాం. ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో ఉన్న పంచాయతీ కార్యాలయాల్లో సైతం మరుగుదొడ్ల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.

– రాజేంద్ర ప్రసాద్, ఎంపీడీఓ

రెవెన్యూ అధికారుల డిప్యుటేషన్ ఎత్తివేయాలి

- బీఆర్ఎస్వీ నాయకుడు రాజుకుమార్



నిరసన వ్యక్తం చేస్తున్న యువకులు

కన్నాయిగూడెం: ఇతర మండలాలకు పంపించిన తహసీల్దార్, ఆర్‌ఐ ల డిప్యుటేషన్ వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ ములుగు జిల్లా నాయకుడు దుర్గం రాజు కుమార్ అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయానికి బుధవారం వివిధ అవసరాల నిమిత్తం వచ్చిన ప్రజలతో కలిసి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాజు కుమార్ మాట్లాడుతూ.. మండలంలో విధులు నిర్వర్తించాల్సిన తహసీల్దార్, ఆర్‌ఐ డిప్యుటేషన్‌పై పక్క మండలాలకు వెళ్లడంతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అధికారులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మండలంలోని విద్యార్థులు కులం, ఆదాయం, నివాసం ధ్రువీకరణ పత్రాల కోసం కార్యలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల ప్రారంభం నాటికి సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉండగా.. నేటికీ అధికారులు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు.

సీఎంపీఎఫ్ పెండింగ్‌లో ఉండొద్దు



మాట్లాడుతున్న కమిషనర్ హరిపచోరి

భూపాలపల్లి అర్బన్ : సీఎంపీఎఫ్, పెన్షనర్ల సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని సీఎంపీఎఫ్ కమిషనర్ హరిపచోరి ఆదేశించారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో బుధవారం జీఎం కార్యాలయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులతో జీఎం రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సీఎంపీఎఫ్, పెన్షనర్ల సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని వాటిని పరిష్కరించాలని సూచించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ’ లబ్ధిదారుల వివరాలివ్వండి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వాజేడు: మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలు ఇవ్వాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ విజయను కోరారు. ఈమేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి రఘుపతి రావు మాట్లాడుతూ.. లబ్ధిదారుల ప్రస్తుత ఇంటి వివరాలను కూడా అందించాలని కోరారు. పైలట్ గ్రామ పంచాయతీగా ఎంపికైన టేకులగూడెం గ్రామ పంచాయతీ మినహా మిగిలిన 16 గ్రామ పంచాయతీల్లో ఎంపికై న లబ్ధిదారుల వివరాలు ఇవ్వాలని కోరారు. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని పేర్కొన్నారు. ఆయన వెంట దామోదర్, కృష్ణ బాబు, ప్రవీన్ ఉన్నారు.

సాంకేతిక అభివృద్ధికి ఆద్యుడు రాజీవ్



మంగపేట: రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వాజేడులో నివాళులర్పిస్తున్న నాయకులు

- జిల్లా వ్యాప్తంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి
- నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ, వివిధ సంఘాల బాధ్యులు

మంగపేట : దేశంలో సాంకేతిక అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప పరిపాలన దక్షుడు దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి కొనియాడారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసిన నాయకుడు రాజీవ్ అన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశాభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కారుపోతుల నర్సయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, యానయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

వాజేడు : మండల కేంద్రంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజీవ్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద్‌రాజు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడారు. భారత దేశానికి కంప్యూటర్ టెక్నాలజీని తీసుకు వచ్చిన ఘనత రాజీవ్ గాంధీదని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు జగన్నాథరాజు, రాణిమేకల రాంబాబు, గౌరయ్య, ఎల్లయ్య, ఖాజావలి, సంజీవ, రామ్మూర్తి తదితరులు ఉన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఏటూరునాగారం : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎంతో ముందు చూపు కలిగిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇర్సవడ్ల వెంకన్న, గాంధీ, బాలరాజు, వంగపండ్ల రవి, గియా, గౌస్, ఖలీల్, లాలయ్య, శివ, రమేష్, హనుమంత్ పాల్గొన్నారు.

ముస్తాబైన హనుమాన్ దేవాలయాలు



కొండగట్టుకు బయల్దేరిన మాలధారులు



తలపై ఇరుముడి పెడుతున్న అర్చకులు

- నేడు హనుమాన్ జయంతి

ఏటూరునాగారం/ వెంకటాపురం(కె): నేడు(గురువారం) హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాలను రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. ఏటూరునాగారం క్రాస్‌రోడ్డులోని భక్తాంజనేయస్వామి ఆలయంలో పంచామృత అభిషేకాలు, అర్చనలు, పూలతో పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అర్చకులు యల్లాప్రగడ సూర్యనారాయణశర్మ తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. పప్కాపురంలోని ఆంజనేయస్వామి, ఓడవాడలోని ఆంజనేయస్వామి ఆలయంలో మామిడితోరణాలు అలంకరించారు. పలు ఆలయాల్లో చలువ పందిర్లను ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు ఏర్పాట్లు చేశారు. వెంకటాపురం(కె) మండలంలోని ఎదిర, సూరవీడు, ఆలుబాక, రామచంద్రాపురం, చొక్కాల, వెంకటాపురం, బెస్తగూడెం గ్రామాల్లోని ఆలయాలను ముస్తాబుచేశారు.



విద్యుత్‌దీపాలతో ముస్తాబైన ఆలయం

మాలధారుల ఇరుముడి..

శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఆంజనేయస్వామి మాలధారులు ఇరుముడి ధరించి కొండగట్టుకు బయల్దేరారు. ఆలయ ప్రధాన అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావు ప్రత్యేక మంత్రోచ్చరణలతో స్వాములకు ఇరుముడి కట్టి యాత్రలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నియమాలను ఉపదేశించారు. ఆలయంలో ఆంజనేయస్వామి శరణుఘోషతో మార్మోగింది.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత



సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్సై వెంకటేశ్వర్‌రావు

ములుగు: వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న ఏడు మొబైల్ ఫోన్లను ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు బుధవారం అందించారు. సెల్‌ఫోన్ల విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని ఎస్సై తెలిపారు. మొబైల్ ఫోన్‌లను పొగొట్టుకున్నా, ఎవరైనా దొంగిలించబడినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసిన స్టేషన్ సిబ్బంది ఆయన అభినందించారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

ములుగు రూరల్/ములుగు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 100 సంవత్సరాల చరిత్ర కలిగిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఈమేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానాన్ని లేబర్ కోడ్‌లలో ప్రతిపాదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజల ఆస్తిగా ఉన్న రైల్వే, రోడ్డు, ఎయిర్ వేస్, పోర్టులు, టెలికాం తదితర మౌలిక రంగాల్లో నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు, స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సద్దాం హుస్సేన్, మొగిళి, నారాయణ, శివ, రవి, నాగరాజు, రమేష్, సంపత్, నీలాదేవి, రజిత, వాణి, కేత, రేఖ, సరస్వతి, అనిత, భవాని, సుజాత పాల్గొన్నారు.

కూలిన కటౌట్.. తప్పిన ప్రమాదం





ఈదురుగాలులకు కూలిన కటౌట్, ప్రమాదకరంగా కర్రలతో ఉన్న కటౌట్

చిట్యాల : కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలకు వస్తున్న భక్తులకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన కటౌట్ బుధవారం గాలిదుమారానికి కూలింది. సోమవారం సాక్షిలో ప్రమాదకరంగా కటౌట్ అనే శీర్షిక వెలువడింది. అయిన అధికారులు దానిని పట్టించుకోని సరిచేయకపోవడంతో గాలిదుమారానికి కూలిపోయింది. రోడ్డుపై ని త్యం రద్దీగా మారిన వాహనాలపై ఎలాంటి ఆటంకం లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. కాగా ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న కటౌట్‌లను తొలగించి భక్తులు ప్రమాదాలబారిన పడకుండా చూడాలి.

కటౌట్‌ను తొలగించాలి..

కాళేశ్వరం బస్టాండ్ నుంచి నూతన బస్టాండ్‌కు వెళ్లే దారిలోని మలుపు వద్ద మరో భారీ కటౌట్ శనివారం రాత్రి వర్షానికి సగం కూలిపోగా కర్రలు మాత్రమే మిగిలాయి. దీంతో అటుగా వెళ్తున్న భక్తులు, వాహనాలపై కూలిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు కర్రలతో ఉన్న కటౌట్‌ను తొలగింయచాలని భక్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు మెడల్స్ అందజేత


కాటారం : మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల అప్‌గ్రేడ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించగా బుధవారం మంత్రి సీతక్క అభినందించారు. హైదరాబాద్‌లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో కళాశాలకు చెందిన సుప్రియ, లావణ్య, సాయికీర్తనను మంత్రి సీతక్క సన్మానించి మెడల్స్‌తో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. గురుకులం విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో నిలవాలని మంత్రి సూచించినట్లు ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

రేగొండ : మండలంలోని కోటంచ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పురోహితులు బుచ్చమచార్యులు ఆధ్వర్యంలో బుధవారం భక్తిశ్రద్ధలతో భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ స్థపతి వల్లినాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించారు.

బీఆర్ఎస్‌కు అంత ప్రేమ ఎందుకో..

- కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ



సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వరీ

కాటారం : కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ప్రొటోకాల్ అంశాన్ని రాద్ధాంతం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, పుట్ట మధుకు ఎంపీ అంటే అంత ప్రేమ ఎందుకో చెప్పాలని కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీకి ప్రతిపక్షంలో ఉన్న పుట్ట మధుకు సంబంధం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మంథని నియోజకవర్గంలో జరిగిన నాలుగు దళిత హత్యల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న పుట్ట మధు దళితులపై కపట ప్రేమను వలకపోయడం విడ్డూరమన్నారు. ఎంపీ వంశీ గెలుపునకు మంత్రి శ్రీధర్‌బాబు, యువ నాయకుడు శ్రీను బాబు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.

ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలి



పూజలో పాల్గొన్న నిషిధర్‌రెడ్డి

రేగొండ : ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గూడెపల్లి గ్రామంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభం, నవగ్రహాలు, జంటనాగులు, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. మాజీ సర్పంచ్ లింగంపల్లి ప్రసాద్‌రావు, ఆలయ చైర్మన్ సిరికొండ రవీందర్ రావు, వేణు, సుధాకర్ రావు, ప్రదీప్‌రావు, తదితరులు పాల్గొన్నారు.